షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
RNI : APTEL / 2023 / 89152
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
1st Year Happy Work Anniversary.
Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 313 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 09 నవంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 313 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 09 November 2025 PAGES : 8 PRICE : 3/-

## ఎర్రచందనం గోదామును పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 08)



తిరుపతి జిల్లాలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటించారు. మామండూరు అటవీ ప్రాంతాన్ని సందర్శించి అక్కడ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఎర్రచందనం, అంకుడు, తెల్లమద్ది, వెదురుతో పాటు శేషాచలంలో మాత్రమే కనిపించే అరుదైన మొక్కలు పరిశీలించి అటవీ అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. నేపియర్ రిజర్వ్ ఫారెస్ట్ వద్ద ఉన్న వాచ్ టవర్ నుంచి మొత్తం అటవీ ప్రాంతాన్ని వీక్షించారు. ఎర్రచందనం స్మగ్లింగ్ నిరోధక ఆపరేషన్స్, టాస్క్ ఫోర్స్, అటవీ సిబ్బంది కూంబింగ్ తదితర వివరాలను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. మంగళంలోని ఎర్రచందనం గోదామును పరిశీలించిన అనంతరం తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో అటవీ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

## రూ.2,203 కోట్లతో 7 పరిశ్రమలకు చంద్రబాబు శంకుస్థాపన



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 08)

చిత్తూరు జిల్లా కుప్పంలో ఒకేసారి 7 పరిశ్రమలకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, పలు సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు ఆన్‌లైన్‌లో మాట్లాడారు. కుప్పానికి త్వరలో రూ.6,300 కోట్ల పెట్టుబడులతో మరో 8 కంపెనీలు వస్తున్నాయని చంద్రబాబు తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన విద్యుత్ మొత్తం స్థానికంగానే తయారు చేస్తామన్నారు. ఇక్కడి నుంచి పలు ప్రాంతాలకు సౌరవిద్యుత్ అందిస్తామని చెప్పారు." కుప్పంలో డెయిరీ, -మిగతా 2లో

## పాట్నా చేరుకున్న నారా లోకేశ్... ఘనస్వాగతం పలికిన బీజేపీ నేతలు

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ తరపున లోకేశ్ ప్రచారం
రేపు పాట్నాలో బహిరంగ సభలో ప్రసంగం
యువతకు ఉద్యోగాల కల్పనే ప్రధాన ప్రచారాంశం
ఏపీకి పరిశ్రమలు తెచ్చిన అనుభవంతో లోకేశ్ ఆహ్వానం




# ఆపరేషన్ మొదలైతే ఆగదు...



## ఎర్రచందనం స్మగర్లకు పవన్ కళ్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్



- ఆపరేషన్ మొదలైతే ఆగదు...
  ఎర్రచందనం స్మగర్లకు పవన్ కల్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్
- ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపుతామన్న పవన్ కల్యాణ్
- నలుగురు కీలక స్మగ్లర్లను గుర్తించామని వెల్లడి
- తిరుపతిలో అటవీ ప్రాంతాలు, గోదాములను పరిశీలించిన అటవీశాఖ మంత్రి
- స్మగ్లింగ్ కట్టడికి కర్ణాటక ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంటామని వెల్లడి
- అక్రమార్కుల ఆస్తులు స్వాధీనం చేసుకుంటామని తీవ్ర హెచ్చరిక
- చెట్ల నరికివేతలో పాలుపంచుకోవద్దని స్థానికులకు విజ్ఞప్తి

2

## గొప్ప చరిత్రకు ప్రేరణ వందేమాతరం: మాధవ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 08)

వందేమాతరం గేయాన్ని ప్రతి ఒక్కరూ ఆలపించాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన వందేమాతరం గేయం 150 ఏళ్ల సంబరాల్లో మాధవ్ మాట్లాడారు. బ్రిటిష్ వాళ్లు దేశాన్ని విభజించే యత్నం చేసినప్పుడు ఈ గేయం అస్త్రంలా అడ్డుకుందన్నారు. స్వాతంత్ర్య పోరాటానికి, గొప్ప చరిత్రకు ప్రేరణగా నిలిచిందన్నారు. కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ ఈ గేయం పాడుతూ అంతా స్ఫూర్తి పొందాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి, నాయకులు దయాకర్‌రెడ్డి, -మిగతా 2లో

## క్వాంటమ్ కంప్యూటర్ సిద్ధమైంది.. షిప్‌మెంటే మిగిలింది: చంద్రబాబు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 08)

విశాఖలో ఈ నెల 14, 15 తేదీల్లో సీఐఐ సదస్సు నిర్వహించనున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ఈసారి సీఐఐ సమ్మిట్ నిర్మాణాత్మకంగా జరగనుందని పేర్కొన్నారు. ఇందులో ప్రజంటేషన్, ఎగ్జిబిషన్, ఎగ్జిక్యూషన్ ఒప్పందాలు జరుగుతాయన్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. "పెట్టుబడుల సాధనలో లోకేశ్ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. క్వాంటమ్ కంప్యూటర్ సిద్ధమైంది.. షిప్‌మెంటే మిగిలింది. గడువులోపే ఇది అమరావతికి వచ్చేలా చర్యలుతీసుకుంటాం. అవినీతి నిర్మూలనకు సమగ్ర చర్యలు చేపడుతున్నాం. పెండింగ్‌లోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఆదేశాలిచ్చాం. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రెవెన్యూ అంశాలు సంక్లిష్టంగా మారాయి. 22ఏ నిషేధిత జాబితా భూములపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం. ఎమ్మెల్యేలు విధిగా ప్రజాదర్బార్ నిర్వహించాల్సిందే. లోకేశ్ ఆదేశాలతో ఎమ్మెల్యేల్లో కదలిక వచ్చి ప్రజాదర్బార్ నిర్వహించారు. ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కారమయ్యేలా వ్యవస్థ ఏర్పాటే మా లక్ష్యం.



**అమరావతి బ్రాండ్ ఇమేజ్ పెరిగింది**

అమరావతి బ్రాండ్ ఇమేజ్ పెరిగింది. హైదరాబాద్ స్థాయిలో ఇక్కడ భారీ ఈవెంట్లు జరుగుతున్నాయి. ప్రభుత్వం కూడా భారీ ఈవెంట్లను ప్రోత్సహిస్తోంది. తమన్ మ్యూజికల్ నైట్, విజయవాడ ఉత్సవ్, ఇళయరాజా -మిగతా 2లో

## మా జీవితాంతం అనంతపురం నేలకు రుణపడి ఉంటాం: మంత్రి లోకేశ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 08)

తమ జీవితాంతం అనంతపురం నేలకు రుణపడి ఉంటామని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. భక్త కనకదాస జయంతి సందర్భంగా అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో ఆయన కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి మంత్రి లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భక్త కనకదాస జీవితం అందరికీ స్ఫూర్తి అని పేర్కొన్నారు. సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా సమాజ చైతన్యానికి ఎంతో కృషి చేశారన్నారు. తన కీర్తనలు, రచనలతో ఆధ్యాత్మిక విలువలు పెంపొందించారని వివరించారు.

కురబలు తెదేపాకు ఎప్పుడూ అండగా నిలబడ్డారని తెలిపారు. బాలయ్యను మూడు సార్లు గెలిపించి అసెంబ్లీకి పంపిన గొప్ప నేల అనంతపురం అని కొనియాడారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో చీకటి రాజ్యం చూసినట్లు తెలిపారు. ఏపీ ప్రజల కోసం చేయాల్సిన అన్ని పనులు ఒక్కొక్కటిగా చేసుకుంటూ వస్తున్నట్లు వివరించారు. ఆదరణ పథకం కింద కురబలకు పనిముట్లు అందిస్తామన్నారు.

## బస్సు సర్వీసులతో పర్యాటకంగా అభివృద్ధి చెందే అవకాశం: మంత్రి టీజీ భరత్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 08)



ప్రపంచ బాలల పండుగ పేరిట వీవీఐటీయూ ఆధ్వర్యంలో రెండో రోజు 'బాలోత్సవ్' కార్యక్రమం కొనసాగింది. సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో పోటీలు జరుగుతున్నాయి. రెండో రోజు చిన్నారుల జానపద నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డిజిటల్ చిత్ర లేఖనం, సంగీతం, కథారచన, శాస్త్రీయ నృత్యం, సైన్సు ఆవిష్కరణలు, లఘు నాటికలు, జానపద గీతాలు, ఏకపాత్రాభినయం, స్పెల్ బీ, తెలుగు పద్యం, తెలుగులోనే మాట్లాడుదాం, కవితా రచన, లేఖా రచన తదితర విభాగాల్లో చిన్నారులు పాల్గొని ఆకట్టుకున్నారు.

## కొలికపూడి, కేశినేని వివాదం.. చంద్రబాబు చేతికి క్రమశిక్షణ కమిటీ నివేదిక



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 08)

ఎన్టీఆర్ జిల్లా తిరువూరు తెదేపా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని వ్యవహారంపై రూపొందించిన నివేదికను క్రమశిక్షణ కమిటీ, ఆ పార్టీ అధినేత చంద్రబాబుకు అందజేసింది. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో క్రమశిక్షణ కమిటీ శనివారం భేటీ అయ్యింది. కమిటీ సభ్యులు కొనకళ్ల నారాయణ, వర్ల రామయ్య, -మిగతా 2లో

# రాష్ట్రస్థాయి స్కిల్ కాంపిటీషన్ కు ఎంపికైన కరేడు విద్యార్థులు





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 8)**

నెల్లూరు జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో నెల్లూరు సెయింట్ జాన్ పాఠశాల నందు జరిగిన పీఎం శ్రీ స్కూల్స్ కు సంబంధించి న స్కిల్ కాంపిటేషన్ నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరేడు నలుగురు విద్యార్థులు మొదటి స్థానం సాధించారు. పాకల వెంకట వరలక్ష్మి, 2. నాదెండ్ల గాయత్రి 3. మాచవరం జస్మిత, 4. బాపనపల్లి అమూల్య, సదరు విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాసులు, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బాలేశ్వరరావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు. వీరు రాష్ట్రస్థాయి పోటీలలో నవంబర్ చివరి వారంలో హైదరాబాదులో పాల్గొంటారు.

**మొదటి పేజీ తరువాయి**

# రూ.2,203 కోట్లతో 7 పరిశ్రమలకు చంద్రబాబు శంకుస్థాపన

పౌల్ట్రీ రంగం విస్తరించాలి. గతంలో కుప్పంలోనే మైక్రో ఇరిగేషన్ ప్రారంభించా. ఆ తర్వాత రైతుల పిల్లలు కూడా ఐటీ చదివారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్నారు. ఐటీ ఉద్యోగాలు చేసిన వారిలో కొందరు పారిశ్రామికవేత్తలుగా మారారు. విదేశాల్లో ఉన్న భారతీయుల్లో 35శాతం తెలుగువాళ్లే. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామిక వేత్త రావాలి. కుప్పంను ఎడ్యుకేషనల్ హబ్‌గా మారుస్తాం. ఇప్పటికే కుప్పంలో యూనివర్సిటీ, మెడికల్, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కాలేజీలు ఉన్నాయి. ప్రైవేటు, రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రోత్సహిస్తాం. ఇక్కడి నుంచి విదేశాలకు నాణ్యమైన పండ్లు ఎగుమతి చేస్తాం. ఎవరికి ఏ వ్యాధి ఉన్నా.. ఇంటివద్దే చికిత్స అందించేలా చర్యలు తీసుకుంటాం. ఏఐ.. భవిష్యత్‌లో మీకు ఆరోగ్య సలహాదారుగా మారుతుంది" అని చంద్రబాబు అన్నారు. నిర్దేశించిన సమయానికి పరిశ్రమలు ప్రారంభించాలని సూచించారు. రూ.2,203 కోట్ల పెట్టుబడితో కుప్పంలో 7 పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ప్రైవేటు సంస్థలు ముందుకు రాగా.. వాటికి ప్రభుత్వం అనుమతులిచ్చింది.

# పాట్నా చేరుకున్న నారా లోకేశ్... ఘనస్వాగతం పలికిన బీజేపీ నేతలు

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 08)**

ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఎన్డీయే తరపున పాలుపంచుకునేందుకు శనివారం పాట్నా చేరుకున్నారు. టీడీపీ ఎంపీలతో కలిసి వచ్చిన ఆయనకు స్థానిక బీజేపీ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన బీహార్ పారిశ్రామికవేత్తలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో సమావేశం కానున్నారు.బీహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు రెండు దశల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే నవంబర్ 6న తొలి దశ పోలింగ్ ముగిసింది. రెండో దశలో 122 స్థానాలకు నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. నవంబర్ 9 సాయంత్రంతో ప్రచారం ముగియనున్న నేపథ్యంలో, చివరి రెండు రోజులు లోకేశ్ ఎన్డీఏ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తారు. శనివారం సాయంత్రం రెండు కీలక సమావేశాల్లో పాల్గొని, ఆదివారం పాట్నాలో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

**ఉద్యోగాల కల్పనే ప్రధాన అస్త్రం**

బీహార్ యువత ఎదుర్కొంటున్న వలసల సమస్యను, నిరుద్యోగాన్ని ప్రధానంగా ప్రస్తావించాలని ఎన్డీఏ నాయకత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో, ఆంధ్రప్రదేశ్‌కు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా గూగుల్ డేటా సెంటర్ వంటి భారీ ప్రాజెక్టులను ఆకర్షించడంలో లోకేశ్ చూపిన చొరవను ఎన్డీఏ ప్రత్యేకంగా పరిగణించింది. ఆయన అనుభవాన్ని బీహార్ యువతకు వివరిస్తే, ఉద్యోగాల కల్పనపై ఎన్డీఏ ఇస్తున్న హామీలకు విశ్వసనీయత పెరుగుతుందని భావిస్తోంది.సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లకు ఉత్తరాదిలో మంచి గుర్తింపు ఉన్నప్పటికీ, యువతకు ఉద్యోగాల కల్పన అంశంపై లోకేశ్ ద్వారా ప్రచారం చేయిస్తేనే ఎక్కువ ప్రభావం ఉంటుందని ఎన్డీఏ నేతలు భావించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడితే బీహార్ అభివృద్ధి పథంలో పయనిస్తుందని, స్కిల్స్ సెన్సస్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని లోకేశ్ తన ప్రచారంలో వివరించ నున్నారు. ఆయన ప్రచారంతో యువత మద్దతు కూడగట్టవచ్చని ఎన్డీఏ కూటమి విశ్వాసంతో ఉంది.

# కొలికపూడి, కేశినేని వివాదం.. చంద్రబాబు చేతికి క్రమశిక్షణ కమిటీ నివేదిక

పంచుమర్తి అనురాధ తదితరులు సమావేశమయ్యారు. తిరువూరు వివాదంపై ఇద్దరు నేతలతో విడివిడిగా మాట్లాడిన కమిటీ.. వారి నుంచి వివరణ తీసుకుంది. నేతలు ఇచ్చిన వివరణతో పాటుస్థానిక పరిస్థితులపై రూపొందించిన నివేదికను క్రమశిక్షణ కమిటీ.. చంద్రబాబుకు అందజేసింది. నివేదికను అధ్యయనం చేసి చంద్రబాబు ఓ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

# క్వాంటమ్ కంప్యూటర్ సిద్ధమైంది.. షిప్‌మెంటే మిగిలింది: చంద్రబాబు

మ్యూజికల్ నైట్ వంటివి ప్రత్యేక గుర్తింపు తెస్తున్నాయి. ఓవైపు భారీ ఈవెంట్లు, మరోవైపు భారీ పెట్టుబడులతో ఏపీ దూసుకెళ్తోంది. నాయుడుపేటలో తెలంగాణకు చెందిన ప్రీమియర్ ఎనర్జీస్ పెట్టుబడులు శుభ పరిణామం. పార్టీ కమిటీలు వీలైనన్నీ నెలాఖరులోగా పూర్తి చేస్తాం. పార్లమెంటు కమిటీలపై కసరత్తు ముమ్మరంగా సాగుతోంది. పార్టీని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్తాం" అని చంద్రబాబు తెలిపారు. అంతకు ముందు చంద్రబాబు ప్రజల నుంచి వినతులు స్వీకరించి పరిష్కారాలను చూపారు.

# గొప్ప చరిత్రకు ప్రేరణ వందేమాతరం: మాధవ్

రమేశ్‌నాయుడు, తపన చౌదరి, శ్రీనివాసరావు, సాదినేని యామినీశర్మ తదితరులు పాల్గొన్నారు. సభలో వందేమాతరం పూర్తి గేయాన్ని ఆలపించారు.

**ఇళయరాజాను కలిసిన భాజపా అధ్యక్షుడు మాధవ్**

సంగీత విభావరి కోసం విజయవాడ వచ్చిన ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజాను భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వందేమాతరం గీతం 150 ఏళ్ల సంబరాల సందర్భంగా ఆయన్ను కలవడం ఆనందంగా ఉందన్నారు. వందేమాతరం పూర్తి గేయం ప్రజలకు అందించే ప్రయత్నంపై ఇళయరాజాతో చర్చించినట్లు వెల్లడించారు.

# ఆపరేషన్ మొదలైతే ఆగదు... ఎర్రచందనం స్మగర్లకు పవన్ కల్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్

ఆంధ్రప్రదేశ్‌లో ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపుతామని, ఈ వ్యవహారంలో ఇప్పటికే నలుగురు కింగ్‌పిన్‌లను గుర్తించామని అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. శనివారం తిరుపతి జిల్లాలో పర్యటించిన ఆయన, మామండూరు అటవీ ప్రాంతంతో పాటు మంగళంలోని ఎర్రచందనం గోదామును పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లో అటవీ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ఎర్రచందనం చెట్టుకు గొప్ప ఆధ్యాత్మిక చరిత్ర ఉంది. ఇది సాక్షాత్తు వేంకటేశ్వరస్వామి గాయం నుంచి పుట్టిందని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి పవిత్రమైన సంపదను కొందరు అక్రమంగా తరలిస్తున్నారు. శేషాచలం అడవుల్లో స్మగ్లర్లు దాదాపు 2 లక్షల చెట్లను నరికి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు ఇప్పటికే ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశామని, జిల్లాల ఎస్పీలతో సమీక్ష నిర్వహించామని తెలిపారు.

ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా కట్టడి చేసేందుకు కర్ణాటక ప్రభుత్వంతో ఒప్పందం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ విషయంపై సీఎం సిద్దరామయ్యను కోరినట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. "ఇప్పటికే నలుగురు ప్రధాన స్మగ్లర్లను గుర్తించాం. వారిని పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఒకసారి ఆపరేషన్ మొదలుపెడితే వెనుదిరిగే ప్రసక్తే ఉండదు. 'ఆపరేషన్ కగార్'ను అమలు చేస్తున్న ఈ దేశంలో స్మగ్లర్ల ఆట కట్టించడం పెద్ద కష్టం కాదు" అని ఆయన స్పష్టం చేశారు.స్మగ్లర్లు స్వచ్ఛందంగా ఈ అక్రమ కార్యకలాపాలను ఆపకపోతే అటవీ చట్టం ప్రకారం వారి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. పర్యావరణాన్ని ధ్వంసం చేస్తే చూస్తూ ఊరుకోబోమని, ఈ అక్రమ నరికివేతలో స్థానిక ప్రజలు, తమిళనాడు కూలీలు భాగస్వాములు కావొద్దని విజ్ఞప్తి చేశారు. ఎర్రచందనాన్ని కాపాడే బాధ్యత వేంకటేశ్వరస్వామి భక్తులపై కూడా ఉందని ఆయన గుర్తుచేశారు.



# టిడిపి కార్యకర్తలను పరామర్శించిన పొడపాటి సుధాకర్, గోచిపాతల మోషే

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 8)**

ఉలవపాడు దక్షిణ బైపాస్ రోడ్డులో గురువారం జరిగిన "కారు – ఆటో " యాక్సిడెంట్‌లో అలగాయపాలెం యస్ సి కాలనీ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు బలమైన గాయాలు కావడంతో ఒంగోలు నగరంలోని రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రావినూతల లక్ష్మమ్మ , రావినూతల బేబీప్రసన్న , రావినూతల యలమందమ్మ లను ఉలవపాడు మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొడపాటి సుధాకర్ , నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒంగోలు నగరంలోని రిమ్స్ ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించి డాక్టర్లతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ధైర్యంగా ఉండాలని , త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు . ఈ సందర్భంగా మోషే మాట్లాడుతూ అలగాయపాలెం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ప్రమాదం జరిగిందని తెలిసిన వెంటనే కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హుటాహుటిన ఒంగోలు రిమ్స్ కి వెళ్లి బాధితులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి డాక్టర్లతో మాట్లాడి బాధితులకు సకాలంలో సరైన వైద్యం అందేలా చూడాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు డాక్టర్ లను ఆదేశించారని మోషే గుర్తుచేశారు. ప్రమాదంలో గాయపడిన వారు పూర్తిగా కోలుకొనేంతవరకు పార్టీ అండగా ఉంటుందని ఎట్టిపరిస్థితుల్లో ఎవరు కూడా అధైర్యపడవద్దని పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందిస్తామని వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పక్షాన పొడపాటి సుధాకర్ , గోచిపాతల మోషే భరోసా కల్పించారు. బాధితులను పరామర్శించిన వారిలో కందుకూరు నియోజకవర్గం ఎమ్మెస్పీ పార్టీ ఇంచార్జ్ రావినూతల ముత్తు , తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు రావినూతల ఆశీర్వాదం , చెరుకూరి రవి , కరేటి గోపాల్ తదితరులు ఉన్నారు.

# పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్

## కమిటీ మెంబర్‌గా కుక్కమూడి ప్రసాదరావు

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, నవంబర్ 8)**

పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్‌గా కుక్కమూడి ప్రసాద్‌రావు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శనివారం మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిని వెల్దుర్తిలోని మాచర్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ఆయనను మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి పల్నాడు జిల్లా కలెక్టర్ ఎంపిక చేసిన ఆర్డర్ కాపీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన కుక్కమూడి ప్రసాదరావును అభినందించి ఎస్సీ, ఎస్టీ లకు మంచి సేవలు అందించి అందరి మన్ననలు పొందాలని ఆయన అన్నారు. కుక్కమూడి ప్రసాదరావు మాట్లాడుతూ ఈ పదవి తనకు రావడానికి కృషి చేసిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, పల్నాడు జిల్లా కలెక్టర్, పల్నాడు జిల్లా డిఆర్‌ఓకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పదవి రావడం చాలా సంతోషంగా ఉందని, గత 18 సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ సమస్యలపై సమాజంలో పనిచేసిన అనుభవ ఉందని, ఈ పదవి తన పై మరింత బాధ్యతను పెంచిందన్నారు. తనకు ఇచ్చిన ఈ పదవికి తన వంతు న్యాయం చేస్తానని, ఎస్సీ, ఎస్టీల సమస్యల పట్ల శక్తి వంచన లేకుండా పనిచేస్తూ వారి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, మాదిగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్, మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజ బోయిన మల్లేశ్వరి మధు యాదవ్‌లను కలిసి ధన్యవాదాలు తెలిపారు. వారు ప్రసాదరావును అభినందించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముటుకూరు ఎస్సీ నాయకులు మాచర్ల యోహాను, మాచర్ల చిన ఆంధ్రయ్య (బూత్ ఇంచార్జ్), కుక్కమూడి మరియదాసు, ముటుకూరు జడ్పీ హైస్కూల్ చైర్మన్ మాచర్ల ఇశ్రాయేలు, కుక్కమూడి ఏసోబు, కుక్కమూడి ప్రదీప్ కుమార్, కుక్కమూడి మనోజ్ కుమార్, మాచర్ల లూకయ్య, ప్రజా సంఘాల నాయకులు, వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు, రజక వృత్తిదారుల సంఘం డివిజన్ కార్యదర్శి బొడ్డుపల్లి ఈశ్వరయ్య, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.



షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# పండ్ల వ్యాపారిని సత్కరించిన కనిగిరి డిఎస్పి




(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 8)

శనివారం మధ్యాహ్నం సమయంలో పాత కూచిపూడిపల్లికి చెందిన బేతంశెట్టి మల్లయ్య కనిగిరి టౌన్ ఐస్ పార్లర్ సెంటర్లో పండ్లు కొనుగోలు చేస్తూ తన హ్యాండ్ బ్యాగ్‌ను అక్కడే మర్చిపోయి వెళ్లిపోయారు. తరువాత ఆ స్థలంలో ఉన్న పండ్ల వ్యాపారి షేక్ గౌస్ భాషా ఆ బ్యాగును పరిశీలించగా అందులో సుమారు రూ.7 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు, రూ.50,000 నగదు ఉన్నట్లు గమనించారు. తక్షణమే షేక్ గౌస్ భాషా నిజాయితీగా ఆ బ్యాగును కనిగిరి పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. అనంతరం పోలీసు అధికారులు ఆ బ్యాగు యజమాని మల్లయ్యను గుర్తించి, ఆ వస్తువులను ఆయనకు అందజేశారు. ఈ సందర్భంలో మంచి మనసుతో తన వద్ద ఉన్న బ్యాగును పోలీస్ స్టేషన్‌కు అప్పగించినందుకు కృతజ్ఞతా సూచకంగా కనిగిరి డిఎస్పి పి సాయి ఈశ్వర్ యశ్వంత్, సిఐ షేక్ ఖాజావలి, ఎస్ఐ టి శ్రీరాంలు, షేక్ గౌస్ భాషాని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. (తరువాయి 4లో...)



## 11న జిల్లాకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

### అధికారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించిన జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 8)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 11వ తేదీన జిల్లాకు వస్తున్నందున ఈ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. పీసీ పల్లి మండలం లింగన్నపాలెం గ్రామంలో మధ్య, చిన్న, సూక్ష్మతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) పార్కు ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి వస్తున్నట్లు జిల్లాకు సమాచారం రావడంతో అవసరమైన ఏర్పాట్లు చేయడం పై జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణతో కలిసి కలెక్టర్ శనివారం అన్ని శాఖల ఉన్నతాధికారులతో (తరువాయి 4లో...)



# బాపట్ల జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు




## జిల్లా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 8)

కనకదాసు చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని బాపట్ల జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు జిల్లా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అన్నారు. శనివారం, జిల్లా కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ భక్త కనకదాసు జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భక్త కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా అధికారులకు, కురుప సంఘ సభ్యులకు, ప్రజలకు భక్త కనకదాసు జయంతి శు భాకాంక్షలు తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో కనకదాసు జయంతిని గొప్పగా నిర్వహించుకుంటారని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కనకదాసు జయంతిని అన్ని జిల్లాలలో నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఈ మహానుభావుని యొక్క జీవిత చరిత్రను మనందరం తెలుసుకోగలుగుతున్నామని అన్నారు. కనకదాసు శ్రీకృష్ణునికి గొప్ప భక్తుడని ఆయన అన్నారు. కన్నడ సాహిత్యంను పురాతన, మధ్య, ఆధునిక సాహిత్యం గా 3 భాగాలుగా విడదీశారని ఆయన తెలిపారు. పురాతన కన్నడ సాహిత్యం చాలా కష్టతరమైనదని, అది ఎవరికీ అర్థం కాదని, దాన్ని ఎవరూ చదవలేరని, అర్థం చేసుకుని చదివిన వారు రాజుల వద్ద నుండి బహుమతులు పొందే వారిని ఆయన తెలిపారు. మధ్య కన్నడలో అవసరం లేని కొన్ని పదాలను, పద్యాలను తొలగించి రచనలు చేయడం ప్రారంభించారని ఆయన తెలిపారు. ఆధునిక కన్నడ లో ఇంకా సరళతరం చేయడమైనదని ఆయన అన్నారు. కన్నడ దాసులు, సర్వజ్ఞ అనే కవులు ఉండేవారని, వారు రాజుల ఆస్థానంలో వాడే సాహిత్యాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లే వారిని ఆయన తెలిపారు. వీరు ఒక పల్లె నుండి మరో పల్లెకి వెళుతూ దాసులు సాహిత్య కీర్తనలు పాడుతూ గ్రామాలలోని ప్రజలకు, సమాజం గురించి అవగాహన కల్పిస్తూ వారిలో జ్ఞానాన్ని పెంచే వారని ఆయన అన్నారు. కనకదాసు భారతీయ తత్వవేత్త, సంగీతకారుడు, ఆధునిక కవి, స్వరకర్త అని ఆయన అన్నారు.కనకదాసు కర్ణాటక సంగీతం లో కన్నడ భాషలో రచించిన కీర్తనల వలన ఆయన ప్రాచుర్యం పొందారని ఆయన తెలిపారు. ఇతర హరిదాసుల్లాగే కనకదాసు కీర్తనల్లో సాధారణ కన్నడ భాషను ఉపయోగించే వారని ఆయన తెలిపారు.




4

# 10న జిల్లాలో కేంద్ర బృందం పర్యటన

### జిల్లా కలెక్టరేట్ నందు పంటల డామేజ్ పై ఫోటో ప్రదర్శన అనంతరం కేంద్ర బృందం ఫీల్డ్ విజిట్ చేస్తారు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 8)

ఈ నెల 10న సోమవారం జిల్లాలో కేంద్ర బృందం పర్యటించడం జరుగుతుందని అధికారులు అందరు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. 10న జిల్లా లో కేంద్ర బృందం పర్యటన కు సంబంధించి ఫొటో ఎగ్జిబిషన్, పంటల నష్టం వివరాలు వంటి అంశాలపై శనివారం జిల్లా కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత నెలలో మొంథా తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలు, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ రోడ్లు, కాల్వర్టులు, డ్రేనేజి, కాల్వల నష్టాల అంచనా పై కేంద్ర బృందం బాపట్ల జిల్లాలో పర్యటించడం జరుగుతుందని తెలిపారు. సోమవారం ముందుగా కేంద్ర బృందం జిల్లా కలెక్టరేట్ చేరుకొని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ వద్ద వివిధ శాఖల ద్వారా జరిగిన నష్టం పై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఫీల్డ్ విజిట్ చేయడం జరుగుతుందన్నారు. శాఖల వారిగా జరిగిన నష్టం పై రిపోర్టును జాయింట్ కలెక్టర్‌కు అందజేయాలని సంబంధిత శాఖల అధికారులన ఆదేశించారు. జలవరుల శాఖకు సంబంధించి 3 డివిజన్ల పరిధిలో ఎంత నష్టం జరిగిందని, దానికి ఎంత ఖర్చు అవుతుందన్న పూర్తి వివరాలను జాయింట్ కలెక్టర్ అందజేయాలని, వ్యవసాయ, ఉద్యాన, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, గృహ నిర్మాణ సంస్థ, విద్యుత్ ఇతర శాఖలకు సంబంది ఎంత డామేజ్ జరిగింది, దానికి ఎంత ఖర్చు అవుతుందన్న పూర్తి వివరాలు జాయింట్ కలెక్టర్‌కు అందజేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

# ప్రజల సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది

### రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

(షణ్ముఖ వెలుగు, కొండపి, నవంబర్ 8)

రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం టంగుటూరు మండలం, తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో 77 మంది లబ్ధిదారులకు రూ.53.71 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరుగుచున్నదన్నారు. కొండపి నియోజకవర్గ పరిధిలో 77 మందికి 53 లక్షల 71 వేల రూపాయలు చెక్కులను ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు కొండపి నియోజకవర్గంలో 1002 మంది లబ్ధిదారులకు 8 కోట్ల 59 లక్షల రూపాయల మేర ఆర్థిక సహాయం అందించినట్టు తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఒక్క కొండపి నియోజక వర్గానికే (తరువాయి 4లో...)



# 10న మీకోసం రద్దు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 8)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 11వ తేదీ జిల్లాకు వస్తున్నందున ఈనెల 10వ తేదీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరగాల్సిన ' మీకోసం ' కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పి రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, దూర ప్రాంతాల నుంచి ఎవరూ ' మీకోసం ' అర్జీలు సమర్పించేందుకు జిల్లా కేంద్రానికి రావద్దని ఆయన సూచించారు.

# వైయస్సార్ సీపీ "ప్రజా ఉద్యమం" పోస్టర్ ను ఆవిష్కరించిన యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, నవంబర్ 8)

యర్రగొండపాలెం లోని ఎమ్మెల్యే కార్యాలయం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు నవంబర్ 12న రాష్ట్రవ్యాప్తంగా జరిగే మెడికల్ కాలేజీల ప్రవేటికరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతాష్ఠితకంగా చేపట్టిన వైయస్సార్సీపీ "ప్రజా ఉద్యమం"పోస్టర్ ను శనివారం యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగొండపాలెం కన్వీనర్ ముసలారెడ్డి. పాలీరెడ్డి కృష్ణారెడ్డి. గంట రమణారెడ్డి. దోమ కాల వెంకటేశ్వర్ రెడ్డి. మండల నాయకులు సేన్నారెడ్డి, నాయకులు జబుల్లా, సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీపీలు,అధికార ప్రతినిధి , నియోజకవర్గ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# 11న ముఖ్య మంత్రి చంద్రబాబు పీసీ పల్లె రాక



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 8)

ఈ నెల 11న మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీసీపల్లి మండలంలో ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంకు విచ్చేయ నున్నట్లు స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి కార్యాలయం నుండి ఒక ప్రకటన శనివారం విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతాన్ని సంభందిత అధికారులతో కలసి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పరిశీలించారు. ఆయన వెంట పి సి పల్లె, పామూరు మండలకు చెందిన పలువురు నాయకులు ఉన్నారు.

# గృహ నిర్మాణానికి దరఖాస్తుల స్వీకరణ ఏఈ మరియదాసు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, నవంబర్ 8)

మండలంలోని పీఎంజుగ స్కీమ్ క్రింద పక్కా గృహము లేనటువంటి చెంచు కులస్తులు ఇల్లు దరఖాస్తు చేసుకోవచ్చు. జుగ స్కీమ్ కిందట నాగులవరం పంచాయతీ పరిధిలోని బీకె పాలెం , బీకె పాలెం చెంచు కాలనీ, సుబ్బారెడ్డి పాలెం, బోదనంపాడు,చెంచు కాలనీ ఈ గ్రామాల క్రింద ఇల్లు లేనటువంటి యరుకుల, యానాది, సుగాలీలు ఇల్లు అప్లై చేసుకోవచ్చు. పిఎం 2.0 క్రింద మాచర్ల మండలంలోని లోని ఇల్లు లేని నిరుపేదలైన అన్ని కులాల వారు ఇల్లు అప్లై చేసుకోవచ్చు. అందరు హౌసింగ్ ఆఫీసును సంప్రదించాలని కోరారు.

# బాపట్ల జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు జిల్లా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

కనకదాసు పల్లె పల్లె లో దైవత్వము తెలుపుతూ చివరకు శ్రీకృష్ణుని దర్శనార్థమై ఉడిపికి చేరుకున్నారని, కనకదాసు తక్కువ కులంలో జన్మించినందున ఆలయ ప్రవేశం ఇవ్వలేదని ఆయన తెలిపారు. కనకదాసు పట్టువదలక గుడి బయట కూర్చుని భక్తి పారవశ్యంతో శ్రీకృష్ణ కీర్తనలు గానం చేశారని, ఆ విధంగా కొన్ని వారాల పాటు గుడి బయటనే సొంతంగా వంట వండుకొని తింటూ కాలం గడిపారని ఆయన తెలిపారు. ఆయన భక్తికి గుడి గోడ పగిలిపోయి శ్రీకృష్ణుని విగ్రహం కనకదాసు ఉన్న వైపుకు తిరిగిందని, ఆ పగులుగుండా కనకదాసు స్వామిని దర్శించుకున్నారని ఈ కారణంగానే ఉడిపి దేవాలయం తూర్పుముఖంగా ఉన్నప్పటికీ శ్రీకృష్ణుని విగ్రహం మాత్రం పడమర ముఖంగా ఉంటుందని ఆయన తెలిపారు. సమాజంలో చెడు ఎక్కువైపోయినప్పుడు భగవంతుడు ఎవరో ఒకరి రూపంలో వచ్చి ఆ చెడును తొలగించి మంచిని సమాజానికి అందిస్తారనే గొప్ప నమ్మకం కర్ణాటకలో ఎక్కువగా ఉండేదని ఆయన తెలిపారు. కన్నడ సాహిత్యంలో చాలా సరళమైన అందరికీ అర్థమయ్యే కనడాలో మంచి చెడు చెప్పిన కవిగా కనకదాసు కు మంచి పేరు ఉందని ఆయన తెలిపారు. కన్నడ సాహిత్యంలో సరళంగా కనకదాసు జయంతిని జరుపుకుంటూ అధికారులందరూ చిత్తశుద్ధితో




పనిచేయాలని ఆయన తెలిపారు. అప్పుడు కులం, ఇప్పుడు అధికారం తాండవిస్తుందని, అధికారులు ప్రజల వద్దకు వెళ్లి వారిని మర్యాదగా పలకరిస్తూ వారి సమస్యలను తీర్చినప్పుడు మంచి గుర్తింపు వస్తుందని ఆదిశగా అధికారులందరూ పనిచేసి బాపట్లను ఒక మంచి జిల్లాగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ కనకదాసు 1509వ సంవత్సరం నవంబర్ 6వ తేదీన కర్ణాటక రాష్ట్రంలో జన్మించారని ఆయన తెలిపారు. కనకదాసు సుమారు 100 సంవత్సరాలు జీవించారని ఆయన తెలిపారు. కనకదాసు అసలు పేరు తిమ్మప్ప అని ఆయన తెలిపారు. తిమ్మప్ప శ్రీకృష్ణునికి గొప్ప భక్తుడని, ఆ కాలంలో రాజు దగ్గర కోశాధికారిగా పనిచేసేవాడని ఆయన తెలిపారు. ఆయన డబ్బులో, భోగభాగ్యాలు అనుభవిస్తూ జీవితం గడుపుతున్నందున ఆయనను కనకదాసు అని పిలవటమైనదని ఆయన తెలిపారు. కనకదాసు బాగా చదువుకొని సమాజాన్ని అన్ని కోణాలలో సూక్ష్మ పరిశీలన చేసిన వ్యక్తిని ఆయన అన్నారు. కనకదాసు యుద్ధాలు కూడా చేసేవారిని, ఒక యుద్ధంలో అతను తీవ్రంగా గాయపడి భగవంతుని కృప వలన కోలుకొని, ఆధ్యాత్మిక వైపుకు వెళ్లారని ఆయన తెలిపారు. అప్పటినుండి దైవభక్తిని ప్రజల్లోకి తీసుకువెళ్లారని, ప్రపంచానికి చాటి చెప్పారని ఆయన అన్నారు. వారు చేసిన కార్యక్రమాలను అనుసరించి అందరూ కూడా గొప్ప వ్యక్తులుగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ అధికారి శివలీల, జిల్లా వైద్యశాఖ అధికారి విజయమ్మ, పంచాయతీ అధికారి ప్రభాకర్, పిడి డ్రామా విజయలక్ష్మి, కురుప సంఘ సెక్రటరీ మర్రి నాగ శేషు, కురుప సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది






ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేశారంటే ముఖ్యమంత్రికి పేద ప్రజల పట్ల ఉన్న చిత్త శుద్ధి, అంకిత భావంకు నిదర్శమన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద ప్రతి నెలా 1వ తేదీన పేద ప్రజలకు పింఛన్లు అందచేయడం జరుగుచున్నదన్నారు. దీపం పథకం 2 ద్వారా సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తూ సుమారు రూ.2,700ల ఆర్థిక లబ్ధి చేకూరుస్తున్నట్లు మంత్రి తెలిపారు. తల్లికి వందనం పథకం కింద ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి ఆర్థిక సహాయంను అందచేయడం జరుగుచున్నదన్నారు. మత్స్యకార సేవలో ద్వారా సంవత్సరానికి రూ.20 వేల వంతున, అలాగే ఆటో డ్రైవర్ల సేవలో ద్వారా సంవత్సరానికి రూ.15 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. పేదల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

# 11న జిల్లాకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ నెల 11వ తేదీన ఇటీవల వర్షాలకు జిల్లాలో జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వ బృందం కూడా వస్తున్న నేపథ్యంలో సమన్వయ లోపం తలెత్తకుండా అధికారులకు నిర్దిష్ట విధులు కేటాయించాలని డిఆర్ఓ బి చిన ఓబులేసును ఆదేశించారు.



# పండ్ల వ్యాపారిని సత్కరించిన కనిగిరి డిఎస్పి






# ఇంటింటా 'స్వదేశీ' మన జీవన విధానంగా మారాలి

## బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 8)

ఇంటింటా స్వదేశీ జీవన విధానంగా మారాలి అని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పిలునిచ్చారు. బీజేపీ ఆంధ్రప్రదేశ్ స్వదేశీ విధానాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళుతున్న సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలలో స్వదేశీ భావనను నాటేందుకు తీసుకొచ్చిన "ఇంటింటా స్వదేశీ – ప్రతి హృదయంలో స్వదేశీ" నినాదం ప్రతి భారతీయుడి జీవితంలో ఒక నిత్య సాధనగా మారాలని కోరారు. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలంటే స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సాహించడం తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు. విదేశీ వస్తువులపై ఆధారపడటాన్ని తగ్గించి, మన దేశీయ పరిశ్రమలు ఉత్పత్తి చేస్తున్న వస్తువులను వినియోగించడం ద్వారా భారతీయులకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు కలుగుతాయని చెప్పారు. స్వదేశీ వస్తువుల వినియోగం వల్ల చిన్నతరహా, మధ్య తరహా పరిశ్రమలు బలపడతాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవం అవుతుందని తెలిపారు. దేశీయ వ్యవసాయం, హస్తకళలు, సూక్ష్మ పరిశ్రమలు, సహకార సంస్థలు మరింత అభివృద్ధి చెందడానికి ఇది దోహదం చేస్తుందని డాక్టర్ ఏలూరి తెలిపారు. మన దేశ సంపద, మన చేతుల్లోనే ఉందన్న ఆయన, మనం మన ఉత్పత్తులను వాడితేనే రైతు బాగుపడతాడు, కార్మికుడు సుఖంగా జీవిస్తాడు, దేశం వికసిత్ భారత్ దిశగా ముందుకు సాగుతుంది అని అన్నారు. కాగా ప్రధాని మోదీ ప్రారంభించిన ఆత్మనిర్భర్ భారత్ ఉద్యమం దేశ స్వాభిమానానికి ప్రతీకగా నిలుస్తోందని, స్వదేశీ భావన దానికి మూలస్తంభమని ఆయన తెలిపారు. ప్రతి పౌరుడూ దేశ అభివృద్ధిలో తన వంతు బాధ్యతగా స్వదేశీ ఉత్పత్తులను వినియోగించాలని పిలుపునిచ్చారు. స్వదేశీ ఆలోచన ఒక ఆర్థిక సంస్కరణ మాత్రమే కాకుండా అది దేశభక్తి యొక్క ప్రతిబింబమని ఆయన స్పష్టం చేశారు. స్వదేశీ అంటే కేవలం వస్తువులు కాదు, అది మన ఆత్మ గౌరవానికి ప్రతీక. ప్రతి ఇంట్లో స్వదేశీ స్ఫూర్తి వెలుగొందితేనే 'వికసిత భారత్' లక్ష్యం సాధ్యం అవుతుంది అని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు.



# కనిగిరి డివిజన్ సర్వే ఎంప్లాయీస్ నూతన కార్యవర్గం ఏర్పాటు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 8)



కనిగిరి డివిజన్ సర్వే ఎంప్లాయీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గన్ని శనివారం ఎన్నుకున్నారు. స్థానిక కార్యాలయం నందు జరిగిన కార్యక్రమానికి శ్రీనివాసరావు (టౌన్ సర్వేయర్- ఒంగోలు మున్సిపాలిటీ ) ఎన్నికల అధికారిగా వ్యవహరించాడు. అధ్యక్షణిగా గురవయ్య మండల సర్వేయర్ పొదిలి, ఉపద్యాక్షుడిగా మహేంద్ర రెడ్డి గ్రామ సర్వేయర్ పామూరు-1 సచివాలయం పామూరు మండలం,కార్యదర్శి రాజశేఖర్ గ్రామ సర్వేయర్ గరిమనపెంట సచివాలయం కొనకనమిట్ల మండలం, జాయింట్ సెక్రటరీ గా బ్రహ్మం, దర్శి మండల సర్వేయర్ ,కోశాధికారి గా బాలకృష్ణయ్య గ్రామ సర్వేయర్ దాసరిపల్లి సచివాలయం హనుమంతునిపాడు మండలం, సభ్యులుగా రమణయ్య కనిగిరి మండల సర్వేయర్, దర్బార్ మస్తాన్ దొనకొండ మండల సర్వేయర్ , బాల వెంకటరెడ్డి మర్రిపూడి మండల సర్వేయర్, నవీన్ వెలిగండ్ల గ్రామ సర్వేయర్, అమ్రాన్ ఉప్పలపాడు గ్రామ సర్వేయర్ మండలం , రవితేజ మురుగుమ్మి గ్రామ సర్వేయర్ , పల్లి మండలం ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.వారితో ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు.కార్యక్రమం లో రాష్ట్ర ప్రతినిధి పరిశుద్ధరావు, జిల్లా కార్యదర్శి బాబూరావు మరియు తదితరులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గన్ని ఎన్నుకున్నారు.స్థానిక కార్యాలయం నందు జరిగిన కార్యక్రమానికి శ్రీనివాసరావు (టౌన్ సర్వేయర్- ఒంగోలు మున్సిపాలిటీ ) ఎన్నికల అధికారిగా వ్యవహరించాడు. అధ్యక్షణిగా గురవయ్య మండల సర్వేయర్ పొదిలి, ఉపద్యాక్షుడిగా మహేంద్ర రెడ్డి గ్రామ సర్వేయర్ పామూరు-1 సచివాలయం పామూరు మండలం,కార్యదర్శి రాజశేఖర్ గ్రామ సర్వేయర్ గరిమనపెంట సచివాలయం కొనకనమిట్ల మండలం, జాయింట్ సెక్రటరీ గా బ్రహ్మం దర్శి మండల సర్వేయర్ ,కోశాధికారి గా బాలకృష్ణయ్య గ్రామ సర్వేయర్ దాసరిపల్లి సచివాలయం హనుమంతునిపాడు మండలం, సభ్యులుగా %ఖ%.రమణయ్య కనిగిరి మండల సర్వేయర్, దర్బార్ మస్తాన్ దొనకొండ మండల సర్వేయర్ , బాల వెంకటరెడ్డి మర్రిపూడి మండల సర్వేయర్, నవీన్ వెలిగండ్ల గ్రామ సర్వేయర్, అమ్రాన్ ఉప్పలపాడు గ్రామ సర్వేయర్ సీ ఎస్ పురం మండలం, వై రవితేజ మురుగుమ్మి గ్రామ సర్వేయర్ పీ సీ పల్లి మండలం ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. వారితో ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు.కార్యక్రమం లో రాష్ట్ర ప్రతినిధి పరిశుద్ధరావు, జిల్లా కార్యదర్శి బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

## భక్త కనకదాసు జయంతి సందర్భంగా నివాళులర్పించిన జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

### భక్త కనకదాసు బోధనలు నేటికీ సార్ధకమే



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 8)

భక్త కనకదాసు జయంతి సందర్భంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు, పోలీస్ అధికారులు మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ భక్త కనకదాసు 1509 సంవత్సరంలో కర్ణాటక రాష్ట్రంలో జన్మించి, విశిష్టమైన కవిగా, తత్వవేత్తగా, సామాజిక సంస్కర్తగా గుర్తింపు పొందారని తెలిపారు. తన రచనలు, కీర్తనల ద్వారా సమాజంలోని కుల అసమానతలను రూపుమాపేందుకు కనకదాసు చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఆయన రచనలు ప్రజల్లో భక్తి, మానవత, సమానత్వం, న్యాయం, సత్యం వంటి విలువలను బోధించాయని పేర్కొన్నారు. ఆయన సాహిత్యంతో సామాజిక విప్లవాన్ని తెచ్చిన మహాకవి అని కొనియాడారు. భక్త కనకదాసు బోధనలు నేటికీ సార్థకమని, ఆయన సందేశం సమానత్వం, దయ, సత్యం, సేవ వంటి విలువలు సమాజ అభివృద్ధికి పునాదిగా నిలుస్తాయని అన్నారు. భక్తి మార్గం మనకు ధర్మం, కర్తవ్య నిబద్ధత, మానవత పట్ల అంకితభావం నేర్పుతుందని పేర్కొన్నారు. భక్త కనకదాసు ఆలోచనలు ఈ విలువలకు ప్రేరణనిస్తాయని, ఆయన సందేశాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. మానవతా విలువలను ప్రతిపాదించిన మహనీయుల బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. పోలీసు సిబ్బంది కూడా భక్త కనకదాసు జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గప్రసాద్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ యు సుధాకర్, ఇన్స్పెక్టర్ జగదీష్, ఆర్ఐలు రమణరెడ్డి, సీతారామిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీని వీడి టిడిపిలో చేరికలు

(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, నవంబర్ 8)



పీసీపల్లి మండలం తలకొండపాడు గ్రామం నుంచి ఐదు బీసీ కుటుంబాలు మూడు ఎస్సీ కుటుంబాలు వారిలో ఇద్దరు వార్డు నెంబర్లు స్థానిక నాయకులతో కలిసి కనిగిరి అమరావతి గ్రౌండ్లో ఎమ్మెల్యే ఉగ్ర సమక్షంలో టిడిపి పార్టీకండువాలు కప్పుకోవడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరటం జరిగిందని అన్నారు. మేమందరం టిడిపిలో చేరటానికి ముఖ్యంగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి చేరమని అన్నారు. స్థానికంగా ఎన్నో క్యాంపులు నిర్వహిస్తూ మూడు నెలలకు ఒకసారి ఉచిత కంటి వైద్య శిబిరం క్యాన్సర్ శిబిరాలు వంటి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారు. ఇలాంటి మంచి పనులు చేస్తున్న ఎమ్మెల్యేకి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక కవి, తత్వవేత్త కనకదాసు తన కీర్తనలతో ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందింపజేశారు

### జిల్లా రెవెన్యూ అధికారి బి చిన ఓబులేసు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 8)

ఆధునిక కవి, తత్వవేత్త కనకదాసు తన కీర్తనలతో ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందింపజేశారని జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్లో కనకదాసు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్ఓతో పాటు బీసీ సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, ఆయా శాఖల సిబ్బంది, పలు సంఘాల నాయకులు కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ, కనకదాసు భక్తులకు నేడు పండుగ రోజన్నారు. కర్నాటకలో జన్మించిన కనకదాసు కన్నడ భాషలో రచించిన కీర్తనలు ఎంతో ప్రాచుర్యం పొందాయన్నారు. మన రాష్ట్రంలోని కర్నాటక సరిహద్దు ప్రాంతాల్లో ప్రతి ఇంటిలోనూ కనకదాసు చిత్రపటం ఉంటుందని, అక్కడి ప్రజలు ఆయనను ఎంతో భక్తితో పూజిస్తారని ఆయన తెలిపారు. నిర్మల జ్యోతి, వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కనకదాసు రచనలను కొనియాడారు. బీసీ సంఘాల నాయకులు లంబు నాగేశ్వరరావు, రాచూరి శ్రీనివాసరావు, లంబు రాజేంద్ర, బక్కా సాంబశివరావు, బోలె శ్రీనివాసరావు, బోలె నాగేశ్వరరావు, తదితరులు మాట్లాడారు.

## శ్రీ హరిహర క్షేత్రంలో నేటి నుండి సర్వ దీక్ష స్వాములకు నిత్యాన్నదానం

### శ్రీ అయ్యప్పస్వామి కలశ ప్రతిష్ట మహెూత్సవం మహా పడి భజన కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, నవంబర్ 8)

చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో ఆదివారం నుండి సర్వ దీక్షా స్వాములకు ఏటా ఆనవాయితీగా జరుగు బిక్ష కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు శ్రీ హరిహర క్షేత్రం ప్రతి నిధులు ఒక ప్రకటనలో తెలియచేసారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా క్షేత్రంలో ఆదివారం ఉదయం మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్పస్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, అలంకారాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటలకు హరిహర సుత అయ్యప్పస్వామి వారికి గంగ పూజ, పంచామృత, అభిషేకాలతో పాటు కలశ ప్రాణ ప్రతిష్ట మహెూత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రతినిధులు తెలిపారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ల అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో ఆదివారం నుండి ప్రారంభం కానున్న బిక్ష కార్యక్రమాన్ని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, వారి కుటుంబ సభ్యులు ప్రారంభిస్తారని ఆలయ ప్రతినిధులు తెలిపారు. శ్రీ అయ్యప్పస్వామి కలశ ప్రాణ ప్రతిష్ట, అభిషేకం, మహా పడి పూజ, నిత్యాన్నదాన పధకంలో సర్వ దీక్షా స్వాములు పాల్గొని భిక్ష స్వీకరించి శ్రీ అయ్యప్పస్వామి కృపకు పాత్రులు కాగలరని ఆలయ ప్రతినిధులు దీక్షా స్వాములను కోరారు.

## సైబర్ నేరాల నియంత్రణ పట్ల యువతకు అవగాహన ముఖ్యం

### శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 8)

సైబర్ నేరాల నియంత్రణ పట్ల యువతతో పాటు ప్రతి ఒక్కరికి అవగాహన ముఖ్యమని సి ఎస్ ఆర్ శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాస రావు అన్నారు. సైబర్ నేరాలు జరిగే తీరు తెన్నుల గురించి శనివారం శర్మ కళాశాలలో ఏర్పాటైన అవగాహనా సదస్సులో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సైబర్ క్రైమ్ కు పాల్పడే ముఠాలు అమాయకులను మోసగించి కోట్లాది రూపాయలను వారి అకౌంటు నుండి కాజేశారని ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతూనే ఉన్నాయని వివరించారు. అందువల్ల ప్రతి ఒక్కరూ తమ బ్యాంక్ అకౌంట్ కు సంబంధించిన వివరాలతోపాటు ముఖ్యమైన ఆధారాలను ఎవరితోనూ పంచుకోకపోవడం శ్రేయస్కరమని తెలిపారు. ఏదైనా నేరం జరిగిన వెంటనే సంబంధిత సమాచారాన్ని పోలీసులకు బ్యాంకు అధికారులకు తెలియజేయాలని సూచించారు. సైబర్ అంబాసిడర్ ఎండ్లూరి కరుణాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నదని దానిలో భాగంగా కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన తరగతులను నిర్వహిస్తున్నట్లు వివరించారు.

సైబర్ నేరాలను నియంత్రించే విషయంతో పాటు విద్యార్థుల సందేహాలను ఆయన నివృత్తి చేశారు. ఆంగ్ల అధ్యాపకురాలు గాయత్రి, కంప్యూటర్ లెక్చరర్ సురేంద్ర, తెలుగు లెక్చరర్ శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు. సైబర్ క్రైమ్ కు సంబంధించిన పోస్టర్లను కార్యక్రమంలో ఆవిష్కరించారు.

# వాహనాలు నడిపే మైనర్లకు కంభం ఎస్ఐ హెచ్చరికలు

## మైనర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్ఐ నరసింహారావు




**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 8)**

మైనర్లు వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, కంభం పట్టణంలో కంభం ఎస్సై నరసింహారావు ప్రత్యేక దృష్టి సారించారు. పోలీస్‌శాఖ ఆదేశాల మేరకు శనివారం ఎస్ఐ నరసింహారావు వాహనాలు నడుపుతున్న మైనర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. మైనర్ డ్రైవర్లు, వారి తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. లైసెన్స్ లేనిదే వాహనం నడపడం చట్టరీత్యా నేరమని, మైనర్లు వాహనం నడపడం వల్ల వారి భవిష్యత్తు ప్రమాదంలో పడటంతో పాటు ఇతరుల జీవితాలకు కూడా ముప్పు వాటిల్లే అవకాశం ఉందని ఎస్సై నొక్కి చెప్పారు. 18 ఏళ్ల లోపు పిల్లలకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై, లైసెన్స్ లేని మైనర్లపై కేసులు నమోదుఅవుతాయని తెలిపారు. ఇకపై ఎవరైనా మైనర్లు వాహనాలు నడుపుతూ కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నరసింహారావు హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు 18 ఏళ్లు నిండేవరకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమం యువతలోనూ, తల్లిదండ్రులలోనూ చట్టం పట్ల అవగాహన పెంచడానికి ఉపయోగపడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# డి వి సుబ్బారావుకు ఘన నివాళులు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 8)**

జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ఒంగోలు, శ్రీ వీరాంజనేయ నాట్యమండలి ఒంగోలు వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రతినెలా రెండవ శనివారం జరిగే సాంస్కృతి కార్యక్రమాల్లో భాగంగా శనివారం సాయంత్రం 6 గంటల నుండి నెల్లూరు బస్టాండ్ సెంటర్ ఒంగోలు వద్ద డివి సుబ్బారావు విగ్రహం దగ్గర కార్యక్రమం జరిగింది. ముందుగా డి వి సుబ్బారావు 36వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ తరువాత సత్యహరిశ్చంద్రియం నాటకంలోని అడవి సీను వారణాసి సీను కాటిసీను లను కళాకారులు అద్భుతంగా ప్రదర్శించారు. కళాకారులు పొదిలి బాల గురవయ్య, జీవీ సుబ్బారావు, శిరీష, నెల్లూరు, ద్వారం లక్ష్మారెడ్డి, ద్వారం శ్రీనివాస్‌రెడ్డి, పిచ్చియ పంతులు, గోవిందు, అంగలకుర్తి ప్రసాదు, ఎం శాంతారావు, కట్టా వెంకటేశ్వర్లు తమ నటన ద్వారా ప్రేక్షకులను అల్లరించారు. ఈ కార్యక్రమానిర్వాహకులుగా బేతంశెట్టి హరిబాబు, అంగలకుర్తి ప్రసాదు ధేనువకొండ సుబ్బయ్య, మాకా ఆంజనేయులు ఏల్చూరి అనంతలక్ష్మి, రంగారావు, బేబి, కొప్పోలు వెంకటేశ్వర్లు, శాంతారావు, సుబ్బయ్య, ఎస్‌కె బాబు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలు విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

**రాష్ట్రంలో పార్టీ క్రియాశీలకంగా బలపడేందుకు అందరి సహకారంతో ముందుకు వెళ్తా**

**ప్రపంచవ్యాప్తంగా వామపక్ష భావాలకు ఆదరణ పెరుగుతుంది**

**వామపక్షాల ఐక్యత కోసం సిపిఐ ముందుంటుంది**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 8)**

సిపిఐ రాష్ట్ర 28వ మహాసభల విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు. సిపిఐ 28వ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం ముగింపు సభ కార్యక్రమాన్ని ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో శనివారం నిర్వహించారు. ఈ సభకు సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ ఒంగోలులో సిపిఐ రాష్ట్ర 28వ రాష్ట్ర మహాసభలు కనివిని ఎరుగని రీతిలో విజయవంతం అయ్యాయి అన్నారు. అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర మహాసభ సందర్భంగా ఏపీ ప్రజానాట్యమండలి కళాకారులు సిపిఐ 100 సంవత్సరాల వేడుకలను పురస్కరించుకొని మూడు రోజులు పాటు వందమంది కళాకారులతో, 100 పాటలతో, 100 గళాలతో, 100 కళారూపాలతో సివియన్ గ్రీటింగ్ రూమ్ హాల్ లో నిర్వహించిన ప్రదర్శనలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయన్నారు. ఈ కార్యక్రమాలకు సినీ నటులు మాదాల రవి, ప్రముఖ వాగ్గేయకారులు గోరేటి వెంకన్న, రచయిత జయరాజ్, అన్న నల్లూరి వెంకటేశ్వర్లు వంటి వారు హాజరు కావడం విశేషం అన్నారు. అంతేకాకుండా ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా వ్యాప్తంగా 16 రోజులపాటు సిపిఐ జిల్లా చరిత్ర, చేసిన పోరాటాలు, పోరాట యోధుల చరిత్రను జిల్లా వ్యాప్తంగా ప్రచారం చేయడమే కాకుండా, మహాసభల విశిష్టతను తెలియజేశారని, మహాసభలపై ఆసక్తిని పెంపొందించారు అన్నారు. అలాగే మహా ప్రదర్శనలో గత 30 సంవత్సరాల కాలంలో ఒంగోలులో కని విని ఎరుగని రీతిలో ఎర్ర చొక్కాలతో, ఎర్ర చీరలతో, ఎర్ర గొడుగులతో, దింసా నృత్యాలతో, డప్పుల చప్పుళ్ల తో, విద్యార్థులు, యువత, మహిళలు, పేదలు, వ్యవసాయ కార్మికులు, రైతులు, బడుగు బలహీన వర్గాలు, కార్మికులు, పెద్ద ఎత్తున క్రమశిక్షణతో ర్యాలీలో పాల్గొన్నారని పేర్కొన్నారు. ఒంగోలు నగరంలోని అతిపెద్ద ఫంక్షన్ హాలులో రాష్ట్ర మహాసభలు, ఎటువంటి లోపాలు జరగకుండా జిల్లాలోని సిపిఐ కార్యకర్తలు ఎక్కువగా కష్టపడి పని చేశారని అభినందనలు తెలిపారు. అంతేకాకుండా మహాసభల నిర్వహణ నిధి వసూళ్లలో కూడా జిల్లాలోని దాతలు పెద్ద ఎత్తున సహకరించారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా వామపక్ష భావాలకు ఆదరణ పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త ప్రజలలో మమేకమై, వారి సమస్యల కోసం పోరాటం చేయాలన్నారు. వారిని పోరాటాలలో భాగస్వామ్యం చేయాలి అన్నారు. వారిలో విప్లవ భావాలు పెంచాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో స్వతంత్రంగా సిపిఐ వీలైన ఎక్కువ స్థానాలలో గెలుపోటములతో సంబంధం లేకుండా పోటీ చేయాలన్నారు. వామపక్షాల ఐక్యత కోసం సిపిఐ ముందు వరసలో నిలుస్తుంది అన్నారు. ఈ సభతో సిపిఐ 28వ రాష్ట్ర మహాసభ ఆహ్వాన సంఘం కాలం ముగుస్తుందని తెలిపారు. సిపిఐ ప్రకాశం జిల్లా ఇంచార్జ్ జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ డిసెంబర్ 26వ తేదీన తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం లో నిర్వహించే సిపిఐ 100 సంవత్సరాల వేడుకలను జయప్రదం చేసేందుకు జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి ప్రజలు విరివి గా రావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక కార్యకర్త పని చేయాలని కోరారు.

**ఈశ్వరయ్య కు అభినందనల విల్లువ...**

రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా ఎంపికైన గుజ్జుల ఈశ్వరయ్యకు అభినందనలు వెల్లువెత్తాయి. సిపిఐ ప్రకాశం జిల్లా సమితి, ఒంగోలు మండల సమితి, సంతనూతలపాడు, కొండపి, కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం, ఎర్రగొండపాలెం, దర్శి నియోజకవర్గాల సముతులే కాకుండా మహిళా సమైక్య, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఎస్ టి యు, ఎంప్లాయిస్ యూనియన్, ఆటో వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ, బీసీ సంఘాలు, విద్యార్థి సంఘాలు, పలువురు వైద్యులు, శ్రేయోభిలాషులు ఈశ్వరయ్యను ఘనంగా సత్కరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.




# లోన్ రికవరీ ఏజెంట్లు ఆర్‌బిఐ నిబంధనలను తప్పకుండా పాటించాలి



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 8)**

లోన్ రికవరీ, ఏఈపీఎస్, సీఎస్పీ ఏజెంట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బిఐ) నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ వ్యవహరించాలని కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యస్వంత్ సూచించారు. ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, కనిగిరి సబ్‌డివిజన్ పరిధిలోని ఏజెంట్లకు పాటించాల్సిన నియమాలు, నివారించాల్సిన పలు విషయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రికవరీ, ఏఈపీఎస్, సీఎస్పీ ఏజెంట్లు విధి నిర్వాహణలో ఆర్బిఐ మార్గదర్శకాలను కచ్చితంగా అనుసరించాలి, వాటిని ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రుణ వసూళ్ల సమయంలో ఖాతాదారులను భౌతికంగా లేదా మౌఖికంగా బెదిరించడం, వేధించడం, అసభ్యంగా ప్రవర్తించడం పూర్తిగా నిషేధం అని తెలిపారు. రుణ గ్రాహకులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి, వసూళ్లు చేసే సమయంలో వృత్తి నైపుణ్యంతో, సమయ పరిమితుల్లో (ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు మాత్రమే) వ్యవహరించాలని సూచించారు. అలాగే ఆర్బిఐ నిబంధనల ప్రకారం శిక్షణ పొందిన రికవరీ ఏజెంట్లు మాత్రమే వసూళ్ల ప్రక్రియలో పాల్గొనాలని, ఎవరికైనా వేధింపులు లేదా బెదిరింపులు జరిగినట్లు ఫిర్యాదు వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా రికవరీ ఏజెంట్లను ప్రజల పట్ల మర్యాద, నైతిక విలువలు పాటించేలా వ్యవహరించాలని సూచించారు. ఏఈపీఎస్, సీఎస్పీ పోస్ట్ ఆఫీస్ ఏఈపీఎస్‌లకు పలు సూచనలు ఓటీపీ, పాస్వర్డ్ లేదా ఫింగర్ ప్రింట్ వివరాలను ఎప్పుడూ ఇతరులతో పంచుకోకండి. అధికారిక పోర్టల్ ద్వారానే లాగిన్ అవ్వండి. ఫేక్ లింక్లలో వివరాలు ఇవ్వకండి. ఫేక్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు, కేవైసీలు లింక్‌లను నమ్మకండి. ట్రాన్సాక్షన్ సక్సస్ అయిన తర్వాతనే కస్టమర్ కు డబ్బు ఇవ్వండి. ఆధార్ సమాచారం .నెట్, ఇతర ప్రవేట్ వ్యక్తులకు అమ్మటం, ఇవ్వటం చేయకూదన్నారు. అలా చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి సీఐ ఖాజావలి, పామూరు సీఐ శ్రీనివాసరావు, కొండేపి సీఐ సోమశేఖర్, సబ్ డివిజన్ ఎస్సైలు, రికవరీ ఏజెంట్లు పాల్గొన్నారు.



# సంగమేశ్వర దేవస్థానం వద్ద వనభోజనాలు



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, నవంబర్ 8)**

మండలంలోని చెన్నుపాడు గ్రామ పరిధిలోని శ్రీ సంగమేశ్వర క్షేత్రంలో బ్రాహ్మణ అన్నదాన సత్రమలో శనివారం కార్తీక మాసం సందర్భంగా గ్రామమునకు వనభోజనాలు , పురస్కారాలు ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో సమాజ సేవలో కృషి చేస్తున్న పలువురు బ్రాహ్మణులకుసన్మానం చేసారు యల్. సి ఈఎస్ కళా నిలయం జాతీయ కార్యదర్శి. కొంపల్లి బుచ్చేశ్వర్ రావు. చేస్తున్న. సామజిక ఆధ్యాత్మిక కార్యక్రమాలకు. గుర్తుగా. ఘనంగా సన్మానించారు బ్రాహ్మణ బంధువులు ఘనంగా సన్మానించారుసమాజసేవలో పాల్గొంటూ ఎంతోమందికి స్ఫూర్తిగా ఉన్నారని అన్నారు.. చిన్నారుల్లో ఉండే సజనాత్మకతను వెలికితీస్తూ ప్రోత్సహించడమే కాక ఎంతోచిన్నారి లా ఉంది మందికి పురస్కారాలు ఇచ్చిన ఘనత మన బ్రాహ్మణ బంధువు బుచ్చేశ్వర్ రావు కు దక్కిందని బ్రాహ్మణ అన్నదాన సమాజం నిర్వాహకులు అన్నారు సంగమేశ్వర స్వామి సన్నిధిలో బ్రాహ్మణ బంధువులందరూ కలిసి ఒకే వేదికపై వచ్చి సన్మానం చేయటం చాలా సంతోషించే దగ్గర విషయం అని అన్నారు.. ఈ సందర్భంగా బుచ్చేస్వరారావు మాట్లాడుతూ కార్తీక మాసం పర్వదినా న జిల్లాలోని పలు ప్రాంతాలనుండి వచ్చేసిన బ్రాహ్మణులందరూ కార్తీక వనభోజనాల మహోత్సవంలో పాల్గొ ని ఆ పరమేశ్వరుని యొక్క సేవలో పూజలు చేయటం సంతోషంగా ఉందని ఇందులో భాగంగానే నన్ను సన్మానించటం చాలా సంతోషంగా ఉందని అన్నారు బ్రాహ్మణులు చేస్తున్న కార్యక్రమాలకు తన వంతు ప్రోత్సాహం ఉంటుందని ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు అనంతరం ఘనంగాబుచ్చే స్వర్ రావు. ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు మరియు శ్రీకాళహస్తి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ కామరాజు గడ్డ కుసుమ కుమారి దంపతులు హాజరైనారు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి అత్యధికంగా బ్రాహ్మణులు తరలివచ్చి కార్తీక మాస వనభోజనాల మహోత్సవంలో పాల్గొన్నారు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు రుద్రాభిషేకాలు నిర్వహించారు.

# ప్రజల ప్రాణాలంటే లెక్కలేదా ?

**నేషనల్ హైవే అధికారుల పై**
**కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం**
**రోడ్డు భద్రతా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీత**
**9 నెలల్లో 27 మంది చనిపోయినా స్పందించరా?**
**డిఆర్సీ సమావేశంలో పలు అంశాలను ప్రస్తావించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు**






**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 8)**
ప్రజల ప్రాణాలంటే లెక్కలేదా మీకు అంటూ నేషనల్ హైవే అధికారులపై కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన డిఆర్సి సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరాయకొండ నుంచి కందుకూరు మీదుగా వెళ్లే 167బి జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా, సంబంధిత అధికారులు కనీస జాగ్రత్త చర్యలు తీసుకోవడం లేదని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆధ్వర్యంలో జరిగిన డిఆర్సి సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి ఎన్ ఎండి ఫరూక్, జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్‌రావు, జిల్లా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కలసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. కందుకూరు నియోజవర్గానికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలను ఆయన ప్రస్తావించారు. 167 బి జాతీయ రహదారి ఏర్పాటైన తర్వాత గడచిన తొమ్మిది నెలల్లో 27 మంది ప్రాణాలు కోల్పోయారని ఎమ్మెల్యే నాగేశ్వరావు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు మలుపులు, జంక్షన్ల వద్ద కనీస రోడ్డు భద్రతాచర్యలు తీసుకోకపోవడం వల్లే అంతమంది మృత్యువాత పడ్డారని సంబంధిత అధికారులపై మండిపడ్డారు. ప్రమాదాల నివారణకు అక్కడక్కడా రేడియం స్టిక్కర్లతో కూడిన డ్రమ్ములు ఏర్పాటు చేయించామని చెప్పారు. జాతీయ రహదారి మరీ ప్రమాదకరంగా మారినప్పటికీ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదని అన్నారు. మరిన్ని ప్రమాదాలు జరగకముందే అధికారులు ముందస్తు చర్యలు తీసుకునేలా వారిని ఆదేశించాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు కలెక్టర్ హిమాన్షు శుక్లా గారిని కోరారు. ఇదే జాతీయ రహదారి నుంచి సిటిఆర్ఐ మీదుగా కందుకూరు పట్టణంలోకి వచ్చే రోడ్డును డబుల్ రోడ్డు గా విస్తరించేందుకు 8 కోట్లు మంజూరయ్యాయని, టెండర్లు పూర్తయ్యాయని త్వరలోనే పనులు మొదలవుతాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. సముద్ర తీర ప్రాంతంలోని మత్స్యకార గ్రామాల్లో ఇళ్ల స్థలాల సమస్యను ఎమ్మెల్యే నాగేశ్వరరావు సమావేశంలో గట్టిగా ప్రస్తావించారు . గతంలో మత్స్యకారులు అటవీ భూముల్లో కాలనీలు ఏర్పాటు చేసుకున్నారని, పెరిగిన జనాభా దృష్ట్యా ప్రస్తుతం అవే కాలనీల్లో కొత్తగా ఇల్లు నిర్మించుకునేందుకు సిద్ధమవుతున్నారని చెప్పారు. అయితే స్థానిక రెవిన్యూ అధికారులు ఎన్ఓసి ఇచ్చేందుకు ఒప్పుకోవడం లేదని, దానివల్ల స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. సదరు కాలనీలో ఇల్లు కట్టుకుపోయే వారికి ఎన్ఓసి ఇచ్చేలా రెవెన్యూ అధికారులను ఆదేశించాలని ఎమ్మెల్యే నాగేశ్వరావు విజ్ఞప్తి చేశారు.

ఫారెస్ట్ అధికారుల పనితీరు సరిగా లేదని, పనుల కోసం ప్రజలను పదేపదే ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటున్నారని కలెక్టర్ కు ఆయన ఫిర్యాదు చేశారు. గొట్టిపాటి కొండపనాయుడు కెనాల్ ద్వారా సోమశిల నుంచి 1.5 టీఎంసీల నీటిని రాళ్లపాడు రిజర్వాయర్ కు తీసుకువచ్చేందుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిఎంతో సహకరించారని ఎమ్మెల్యే అన్నారు. కందుకూరు రైతుల తరపున ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.



## మండల ఎస్‌టియు సంఘం ఆధ్వర్యంలో నేడే శతక బాల పోటీలు

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, నవంబర్ 8)**
మండల స్థాయి ప్రైమరీ, హైస్కూల్ స్థాయి విద్యార్థులకు మండల ఎస్టీయూ సంఘం ఆధ్వర్యంలో శతకబాల పోటీలను ఆదివారం ఉదయం 9 గంటలకు మండల కేంద్రంలోని స్థానిక ఎంఆర్‌సి భవన ప్రాంగణ సమీపంలో గల శ్రీ శక్తి భవనంలో శతకబాల పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఎస్టియు అధ్యక్ష, కార్యదర్శులు కె వి జగన్బాబు, ఎస్ కె నజీర్ అహ్మద్‌లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రైమరీ స్థాయి విద్యార్థులకు 50 శతకపద్యాలు. ఇందులో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.2,116లు, రెండవ బహుమతిగా రూ.1,216లు, మూడవ బహుమతిగా రూ.716లు, హైస్కూల్ స్థాయి విద్యార్థులకు 100 పద్యాలు. ఇందులో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.2,116లు, రెండవ బహుమతిగా రూ.1516లు, మూడో బహుమతి రూ.1,116లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు ఈ నెల 14వ తేదీన అనగా బాలల దినోత్సవ సందర్భంగా విజేతలకు నగదు బహుమతులను అందజేయడం జరుగుతుందని అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులందరు నేరుగా వచ్చి పోటీ పరీక్షలో పాల్గొనవచ్చని కూడా తెలిపారు.

## జాతీయ స్థాయి పోలీసు జూడో క్లస్టర్ పోటీల్లో కాంస్యం పతకం సాధించిన కానిస్టేబుల్

**అభినందించిన జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 8)**
అక్టోబర్ 8 నుండి 16 వరకు జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రం శ్రీనగర్‌లో జరిగిన 10వ ఆల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్ 2025 పోటీలలో, ప్రకాశం జిల్లా పోలీసు శాఖకు చెందిన పుల్లలచెరువు పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న డి.ఎన్.బి. రత్నబాబు ఏ గోపి 80-85 కిలోల విభాగంలో కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో కానిస్టేబుల్ డి.ఎన్.బి. రత్నబాబును జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఒకవైపు పోలీసు శాఖలో విధులు నిర్వర్తిస్తూ, మరోవైపు క్రీడలపై ఆసక్తితో నిరంతర సాధన చేస్తూ జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం అభినందనీయమన్నారు. ప్రకాశం జిల్లా పోలీసు శాఖకు చెందిన సిబ్బంది జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచడం గొప్ప విషయమన్నారు. భవిష్యత్‌లో కూడా మరిన్ని విజయాలు సాధించాలని ప్రోత్సహించారు.

## సమాజ సేవలో పా కీ రే




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 8)**
కనిగిరి పట్టణంలోనీ పాడైన సిమెంటు రోడ్లు, స్పీడు బ్రేకర్ల వద్ద తన సొంత నిధులను వెచ్చించి తానే స్వయంగా రిపేర్లు చేసి మానవత్వాన్ని చాటుకుంటున్నారు. కనిగిరి పట్టణం లోని ఎమ్మెస్సార్ రోడ్ లోని దేవదాసు వారి రోడ్, సుభాష్ రోడ్ నందు స్పీడ్ బ్రేకర్ ను పగిలిపోయి ఉండడం గమనించిన పాకిరే పాదచారులు, వాహనచోదకుల ఇబ్బందులను గమనించి దానిని సరి చేశారు. పాకిరే (అభినవ గాంధీ) పాపసాని కిచ్చారెడ్డి ఈ విధంగా నిత్యం ప్రజల్లో మమేకమై ప్రజల శ్రేయస్సు కొరకు అహర్నిశలు పాటుపడుతున్న కిచ్చారెడ్డిని ప్రజలు అభినందిస్తున్నారు.

## గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 8)**
ఒంగోలు వన్ టౌన్ పరిధిలో ఒరిస్సా నుంచి గంజాయి తీసుకొచ్చి ఒంగోలులో విక్రయిస్తున్న , తాగుతున్న వారిని శనివారం సీతారామ పురం కొండపై గంజాయి బ్యాచ్‌ను ఆరుగురిని వన్ టౌన్ సిఐ నాగరాజు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు . వారి వద్ద నుంచి కేజీ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.



## బుదాటి వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న గాండ్ల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు

**చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు**



**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 8)**
శనివారం కంభం మండలం రావిపాడు గ్రామం వాస్తవ్యులు బూదటి వెంకటేశ్వర్లు మోదావతి ఏకైక కుమారుడు, బర్నెల కాశీశ్వరరావు తులసమ్మ పుత్రిక కల్పన వివాహ మహోత్సవానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకటకృష్ణారావు హాజరయ్యారు. వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం నాయకులు చిట్టెంశెట్టి వెంకట సుబ్బారావు, ప్రభాకర్, శ్రీనివాసులు, కోటేశ్వరి, భార్గవి, వరికుంట్ల వెంకటేశ్వర్లు, ఏరువ వెంకటరామయ్య, బూదాటి సత్యం, వాసు, తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# రూ.4 వేల కోట్లు కేటాయించి వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలి

## శాసనమండలి మాజీ సభ్యులు కె ఎస్ లక్ష్మణరావు







(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 8)

మూడు దశాబ్దాలుగా నిధుల లేమితో నత్తనడక నడుస్తున్న వెలుగొండ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 4 వేల కోట్లు కేటాయించి సంపూర్ణంగా పూర్తి చేయాలని శాసన మండలి మాజీ సభ్యులు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్. లక్ష్మణరావు డిమాండ్ చేశారు. ఈనెల 8వ తేదీ శనివారం కనిగిరి లోని డాక్టర్ గురుబ్రహ్మం యోగా కేంద్రంలో జరిగిన వెలుగొండ సాధన సదస్సుకు కె.ఎస్. లక్ష్మణరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. 2025-26 రాష్ట్ర బడ్జెట్ లో కేవలం 400 కోట్లు మాత్రమే వెలుగొండ ప్రాజెక్టుకు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం 4 వేల కోట్లు అవసరమైన ప్రాజెక్టును 2026 ఆగష్టు నాటికి ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. శుద్ధ వాగ్దానాలు మాని వెంటనే 4 వేల కోట్లను విడుదల చేసి బాగా వెనుకబడిన పశ్చిమ ప్రకాశాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా వెలుగొండ ప్రాజెక్ట్ సాధన కోసం ఐక్య కార్యాచరణను రూపొందించి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ వెలుగొండ ప్రాజెక్ట్ ఆలోచన 1996లో ప్రారంభమై 2004లో పాలనా పరమైన అనుమతితో 960 కోట్ల అంచనాతో ప్రారంభమై 20 సంవత్సరాలు గడిచిందని, అంచనా వ్యయం నేటికి 10 వేల కోట్లకు పెరిగిందన్నారు. ఇప్పటి వరకు 6 వేల కోట్లు వ్యయం చేశారని, మరో 4 వేల కోట్లు కేటాయిస్తే వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నీటిపారుదల ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వకుండా అభివృద్ధి పేరుతో కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వ భూములను, సంపదను కట్టబెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెలుగొండ ప్రాజెక్టుకు 4 వేల కోట్లు కేటాయించలేని రాష్ట్ర ప్రభుత్వం పోలవరం - నల్లమల సాగర్ పేరుతో 55 వేల కోట్లతో మరో భారీ ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధమవ్వడం అవివేకమన్నారు. నీటిపారుదల ప్రాజెక్టు నిపుణులు రాచర్ల శివ ప్రసంగిస్తూ 4.47 లక్షల ఎకరాలకు సాగు నీరు, 15 లక్షల మందికి త్రాగు నీరు అందిస్తూ ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే వెలుగొండ ప్రాజెక్టు పట్ల అలసత్వం వహించడం తగదన్నారు.

వెలుగొండ తూర్పు కాలువను మాకేరు ప్రాంతానికి అనుసంధానిస్తే కనిగిరి ప్రాంత వాసుల నీటి అవసరాలు తీరుతాయన్నారు. మానవత అధ్యక్షులు ముక్కు బాలకృష్ణారెడ్డి ప్రసంగిస్తూ చైతన్యవంతమైన పశ్చిమ ప్రకాశం ప్రజలు గళమెత్తి ఉద్యమించి ప్రజాభిప్రాయాన్ని చాటితే ప్రభుత్వాలు దిగిరాక తప్పదన్నారు. నీటిపారుదల నిపుణులు డాక్టర్ యం. శ్యాంప్రసాద్ ప్రసంగిస్తూ మూడు కొండల మధ్య సహజ సిద్ధంగా ఏర్పడే రిజర్వాయిర్లో నీరు నింపితే శాశ్వతంగా తాగునీటిని, సాగునీటిని వెలుగొండ ప్రాజెక్టు అందిస్తుందని తెలిపారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తవ్వా సురేష్ ప్రసంగిస్తూ నేడు నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తి చేస్తే కోట్లాది మందికి ఉపాధి లభించి సంపద సృష్టి జరుగుతుందని, తద్వారా ఆర్థిక అసమానతలు తగ్గుతాయని వివరించారు. సదస్సుకు అధ్యక్షత వహించిన కనిగిరి జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు వి. మాల కొండారెడ్డి ప్రసంగిస్తూ కనిగిరి ప్రాంతంలో నెలకొని ఉన్న ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం వెలుగొండ ప్రాజెక్టుతో సాధ్యమౌతుందని, ఓవైపు వేలాది మంది కిడ్నీ సమస్యలతో బాధపడుతుంటే మరోవైపు డయాలసిస్ సెంటర్ మూత పడడం బాధాకరమన్నారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యేందుకు కావలసిన 4 వేల కోట్లు తక్షణమే విడుదల చేయాలని, పి.సి. పల్లి మండలాన్ని వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోకి తీసుకుని రావాలని, భూనిర్వాసితులకు నష్టపరిహారాన్ని పెరిగిన ధరలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయించి అమలు చేయాలనే తీర్మానాలను సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది. వెలుగొండ ప్రాజెక్టు సాధన సదస్సులో యుటిఎఫ్ నేత మీగడ వెంకటేశ్వర రెడ్డి, వరికపుడిసెల ఉద్యమ నేత పల్నాడు శ్రీను, జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి, డాక్టర్ పి. చెన్న కృష్ణయ్య, జయప్రకాష్, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## మైనర్‌ల తల్లిదండ్రులకు డిఎస్పీ కౌన్సిలింగ్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 8)

జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఒంగోలు పట్టణం, వన్ టౌన్, టూ టౌన్, తాలూకా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో 8 టీములు గా పోలీస్ బృందాలు ఏర్పడి 13 మంది మైనర్ మోటారు సైకిల్ డ్రైవర్లను, 33 మంది ట్రిబుల్ రైడ్, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వాళ్లని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌కు ఒంగోలు టౌన్ డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు తీసుకువచ్చారు. అనంతరం మైనర్లు, వారి తల్లిదండ్రులను, ఇతర బంధువులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. మైనర్లకి మోటార్ వెహికల్స్ ఇవ్వవద్దని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని తెలియజేశారు. ఇంకొకసారి మైనర్లకి వాహనాలు ఇచ్చినా ఆ వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ నాగరాజు, టూ టౌన్ సిఐ మేడా శ్రీనివాసరావు, ఎస్ఐలు పున్నారావు, హరి, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన బోడే రామచంద్ర యాదవ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 8)

భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, బోడే రామచంద్ర యాదవ్, ఒంగోలులోని రిమ్స్ ఆసుపత్రిలో చీమకుర్తి మండలం బండ్లమూడిలో జరిగిన ఘర్షణలో గాయపడిన మాదిగ సమాజ సభ్యులైన కంట్లం యేసుదాసు, చీమకుర్తి మండలం, ఎస్ఎన్‌పాడు బండ్లముడి గ్రామానికి చెందిన మరో ముగ్గురిని ఆయన కలుసుకుని పరామర్శించి జరిగిన ఘటనపై అడిగి తెలుసుకున్నారు. తరువాత, గాయపడిన ప్రతి ఒక్కరికీ రూ.10,000/- అందించారు. నిందితులను వెంటనే అరెస్టు చేసి, గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని ఆయన ప్రకాశం జిల్లా ఎస్పీని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పోలీసులు హత్యాయత్నం సెక్షన్ చేర్చకుండా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును మాత్రమే నమోదు చేశారని మరియు ఇప్పటివరకు ఎవరినీ అరెస్టు చేయలేదని ఆయన ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సభ్యులపై దాడులను ప్రభుత్వం విస్మరిస్తోందని మరియు పోలీసులు ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నారని ఆయన పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం అలగాయపాలెం గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో టీడీపీ సమావేశానికి హాజరుఅయి తిరిగి వస్తున్న ఆటోలో ప్రయాణిస్తున్న 13 మంది ఎస్సీ వర్గానికి చెందిన ప్రయాణికులు గాయపడ్డారని, అయినప్పటికీ ప్రభుత్వం వారికి సరైన వైద్యం అందించడంలో విఫలమైందని ఆయన ప్రస్తావించారు. ఆయన వెంట బీసీ పార్టీ నాయకులు ఉన్నారు.





## బండ్లమూడి బాధితులను పరామర్శించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 8)

చీమకుర్తి మండలం లోని బండ్లమూడి గ్రామంలో అగ్రవర్ణాల దాడికి గురైన ఒంగోలు రిమ్స్ లో చికిత్స పొందుతున్న దళిత బాధితులను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ సిపిఐ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సహాయ కార్యదర్శి ఆర్ వెంకట్రావు, డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, సిపిఐ నాయకులు శ్రీరామ్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com